
# వంశాచారం

**మౌనప్రియ**



''ఉష్... మ్మె గా...''

''అరవొద్దు. ఒక ళ్ళ తరువాత ఒకళ్లం చూద్దాం! '

''సరేలేవే బాబు టె న్ భరించలేకపోతున్నా ఏం చేస్తు న్నారు వాళ్లిద్దరూ చెప్ప వే'' గట్టిగా అంది రాజీ.

''ఏయ్ అరవకే ఇంట్లో ళ్లెవరైనా చూస్తారు'' పద్మిని అంది.

''లేకపోతే ఏంటే ఇందాక ట్నుంచి అదే చూస్తుంది. అక్కడేం జరు గుతుందో చెప్పటం లేదు. పోనీ మన గోడ ఎక్కుదామా అంటే ఈ డ క్కు గోడ ఒక్కళ్లనే మోయలేదు. మ మెక్కితే పడిపో పడిపోతుంది. చూ ం మిడిగు ళ్లేసుకుని ఎలా చూస్తుంద ఏయ్ కళ్యాణీ! చూసింది చాలు ీ ఇక గోడ దిగు'' అంది రా

''అబ్బా.... ఏంటే నీ న . అక్కడేమన్నా జరిగితేగా ీ కు చెప్పడానికి. అన్నయ్యేమో దిన్ని దగ్గరికి రమ్మంటుంటే ఆ మో రానని సిగ్గుపడుతోంది. అ న రమ్మనడం, ఆవిడ రానన ం ఇదే అరగంట నుంచీ జరుగుత న్నది. ఈ సీను ఎప్పుడు పూర్తవ లి. మెయిన్ సీన్ ఎప్పుడు చూ ాలి'' అంది గోడమీదనుంచే చిన్న గొంతుకతో కళ్యాణి.

''ఏయ్ కళ్యాణీ! గోడ ి మ్మవే. ఎవరైనా వస్తారేమో అన్నయ్య వాళ్ళు సెకండ్ కి వెళ్లారు. సినిమా వదిలే టై ు యింది. వచ్చినా వచ్చేస్తారు కావాలంటే మధు అక్కవాళ్ల ఫస్ట్‌నైట్ ు చూద్దాం సరేనా'' అంది పద్మిని.

''పోవే... మీ అన్నయ్య స్తే నాకేమన్నా భయమా! కావాలంటే ను ్య లోపలకి వెళ్ళు. వాళ్ల ఫస్ట్‌నైట్ ఎలా చేసుక ంటారో నేను చూసే వస్తాను'' అంది ధీ ాగా.

అంతలో బయటినుంచి ంట్లోకి ఎవరో వచ్చినట్టుగా అలికిడి వినిపించింది.

''అమ్మో అన్నయ్యవాళ్లే వచ్చుంటారు. మేం పోతున్నాం'' అంటూ రాజీ, పద్మినీ ఇద్దరూ లోనికి పరుగెత్తారు.

పద్మినీ, రాజీల సహాయంతో గోడ అయితే ఎక్కిందిగానీ ఎలా దిగాలో తెలియటం లేదు కళ్యాణికి. పోనీ దూకేద్దామా అంటే భయం. కొంపతీసి ఈ గోడమీదే జాగారం చేయాలా ఏంటి అనుకో గానే ఏడుపు ముంచుకొచ్చింది కళ్యాణికి.

అంతలో పెరట్లోకి ఎవరో వస్తున్న అలికిడి వినిపించింది.

అమ్మో ఏంటిది అతనిటు వస్తున్నాడు. కొంపతీసి గోడ ఎక్కేయడు కదా అని కళ్యాణి అనుకునేలోపే అతగాడు గోడ ఎక్కేశాడు.

అసలే గోడ కదిలి పడిపోయే స్థితిలో ఉందేమో, ఇద్దరి బరువు మోయలేన ట్టుగా ఊగసాగింది.

**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

పడిపోతానేమో అన్న భయంతో భాల్న అతగాడ్ని పట్టుకుం కళ్యాణి.

తనమీద ఎవరిదో చెయ్యి పడగా కెవ్వున అరవబోయిన అత గాడి నోటిని తన చేతులతో మూసేసింది.

అతనికి అర్థమయ్యింది ఎవరో లాగే తనకన్నా ముందే గో ఎక్కారని. తనలాగా ఇలాంటి చిలిపి పనులు సేది ఎవరబ్బా అనుకుంటు వెన్నెల వెలుగులో తనని పట్టుకున్నవాళ్లని చూ డు.

''నువ్వా..?'' అన్నాడు.

మాట్లాడలేక తలదించుకుంది క ్యాణి.

'''నీ దుంపతెగ. అయినా ఇదేం ద్ధే నీకు. అంతగా ఆగలేకపో తే మీ నాన్నని పెళ్లి చేసెయ్యమని అడగలేకపోయా వా?'' అన్నాడు.

''అంటే ఏంటి? నీ ఉద్దేశం. నే వాళ్ల ఫస్ట్‌నైట్ చూడడానికి ఎక్కాననుకున్నావా? అదేం కాదు. చెల్లి వాళ్లతో కలిసి నేను ఆడుకుంటున్నాను. అంతలో మీ చ్చారు. వాళ్లేమో పారి పోయారు. నేనిక్కడే ఉండిపోవా వచ్చింది'' అంది చిరుకోపంగా.

''నీ కహానీలు రేపు వాళ్లకి పుట్ట యే పిల్లలకి చెప్పు. వాళ్లు వింటారు. నాల టివాడికి సరిగా అర్థం కావు'' అన్నాడు నవ్వు తూ.

''నాకిన్ని నీతులు చెబుతున్నావు, నువ్వెందుకు ఎక్కావయ్యా'' అంది వెటకారంగా.

''ఆ.. మీ అన్నయ్యకి డౌట్స్ ఏ న్నా ఉంటే తీరుద్దామని'' అన్నాడు.

''అలాగా మా అన్నయ్యకి ఏమీ డౌట్స్ ఉండవు. అన్నీ మీ అక్కకే. మా అన్నయ్య ఎంత సిగ్గుపడుతున్నా దగ్గరికి వస్తుందేమో చూడు. సిగ్గట సిగ్గు. మరీ అంత సిగ్గు పనికి రాదు'' అంది అక్కసుగా.

''మరే. సిగ్గంటే ఏంటో, అదెలా డాలో తెలిస్తేకదా తమరికి'' అన్నాడు.

''నన్ను అనవసరంగా ఏమన్నా అ న్నావనుకో మా డాడీకి చెబుతా'' అంది ఏడుపు గొంతుతో.

''డాడీకి కాకపోతే జాడీకో, కూ కో చెప్పుకో'' అన్నాడు.

''నువ్వేమన్నా అన్నావో ఇక్కడే ఛేస్తా'' అంది.

''అదేకదా ఇందాకట్నుంచి అనలేదేంటా అనుకున్నా. ఇక మొదలెట్టు. దెబ్బకి వాళ్లు శోభనం మానుకుని పారిపోవాలిగాని'' అన్నాడు.

''నువ్వనగానే నేనేడుస్తానా ఏంటి. చచ్చినా ఏడవను'' అంది.

''ఏడవకపోతే దిగి వెళ్లిపో. నా ఎదురుగా ఎందుకు దిష్టిబొమ్మలా'' అన్నాడు.

''తమరిక్కడే ఉండి ఏం చేస్తారంట. జరిగే సీన్లు చూసి ఎంజాయ్ చేస్తారా! అదేం కుదరదు. ఇద్దరం ఇంట్లోకి వెళ్లిపోదాం పదా'' అంది అతన్ని క్రిందికి నెట్టబోతూ.

''రాక్షసీ పడిపోతానే! అయినా నే చూస్తే నీకేంటి బాధ'' అన్నాడు.

''నన్ను చూడొద్దని నువ్వు చూడొచ్చా'' అంది.

''అవునే. నేనే చూడాలి. ఎందుకంటే ఇప్పుడు ఇక్కడే నేర్చుకుంటేనే కదా- రేపు నా ఫస్ట్‌నైట్‌లో ఏంచెయ్యాలో, ఎలా చెయ్యాలో తెలిసేది'' అన్నాడు.

''నీలాగే నీ పెళ్లామనుకుంటే'' అంది.

''దానికంత సీను లేదు. తగాదాలాడడానికే దానికి టైం చాలదు. ఇక ఇలాంటి విషయాల్లో ఇంట్రెస్టు కూడానా'' అన్నాడు.

''ఇప్పుడు నీ పెళ్లాం విషయం నాకెందుకు గాని నాకు చలేస్తుంది బావా'' అంది.

''బావానా... ఎంత తియ్యగా పిలిచావే. అవసరమైనప్పుడు తప్ప బావా అని పొరపాటున కూడా పిలవ్వు కదా'' అన్నాడు.

''ప్లీజ్... ప్లీజ్. నన్ను క్రిందికి దించవా'' గోముగా అడిగింది.

''తప్పుతుందా! మేనమామ కూతురివి. దించకపోతే మీ నాన్నతో తంటా''

''బావా...'' అంది ఏడుపు గొంతుతో.

''సరేలే'' అంటూ ముందుగా తను గోడ దూకి కళ్యాణిని దూకెయ్యమన్నాడు చెయ్యిస్తూ.

''అమ్మో నాకు భయం. పొరపాటున నీ చేతుల్లో కాకుండా క్రింద పడితే'' అంది.

''నామీద నమ్మకం లేకపోతే దూకకు'' అన్నాడు అక్కడ్నుంచి వెళ్లిపోబోతూ.

దేవుడ్ని తలచుకుని అతని చేతుల్లోకి

## ప్రా....మిస్!

మిసమిసలాడే మిస్సుందర టాబూ బెస్ట్ ఫ్రెండ్ నాగ్. బో స్ ఫ్రెండ్ సాజిద్.

-నాకెవరితోనూ ఎఫైర్స్ లేవు.

-నేనెవర్నీ రహస్యంగా పెళ్లి చేసుకో లేదు.

-నాలో అందం ఎక్కడుం ో నాకే తెలియదు.

ప్రామిస్... అంటుందీ ! 

-విశ్రుత



దూకేసింది.

''అమ్మో...'' అన్న గావుకేక ఖువ డింది అతడి నోటినుంచి.

''ఎందుకలా అరుస్తావు. ఇంట వాళ్లు లేస్తారు'' అంది అతని నోరు మూస్తూ.

''పోవే నీలాంటిదానికి ఎవడు ఏుగు డవుతాడోగాని వాడి పని ఫినిష్'' అన్నాడు.

''నిన్ను చేసుకునేది మాత్రం సుఖంగా ఉంటుందా? వీడితో కాపురం చెయ్యలేము అని పక్కింటి గోడితో వెళ్లిపోతుంది'' అంది.

''అనవసరంగా నిన్ను గోడ దూకి నీతో మాటలు పడాల్సివచ్చింది. ఇంకె ప్పుడన్నా దొరక్కపోతావా. అప్పుడు చెప్పకపోతాన్నా'' అన్నాడు.

''ఏంటి దొరికేది. కనీసం నా ంటిమీద ఓణీ కూడా దొరకదు నీకు'' అని ఊపుమని లోపలికి వెళ్లిపోయింది.

★ ★ ★

''పోండే మీతో మాట్లాడను నేను, నిన్న రాత్రి అలా నన్ను వదిలేసి వచ్చేస్తారా!'' కోపంగా అంది కళ్యాణి.

''సారీనే ఈసారలా చెయ్యం'' అన్నారిద్దరూ.

''అంటే ఏంటి. ఈరోజు కూడా గోడ ఎక్కాలా! అదేం కుదరదు'' అంది.

''అయ్యోరామా! మనం గోడ ఎక్కినా అక్కడేం జరగదు. అదో వంశాచారంగా ఫస్ట్‌డే ఫస్ట్‌నైట్ అక్కడ పారిజాత చెట్టు క్రింద చేస్తారు. ఈరోజునుంచి రూమ్‌లోనే'' అంది రాజీ.

★ ★ ★

రాత్రి ఏడున్నర కావొస్తోంది. వచ్చిన పేరంటాళ్లందరూ వెళ్లిపోయారు.

కళ్యాణికి మాత్రం మనస్సంతా కుతకుతలాడిపోతుంది.

''కళ్యాణీ లే'' అత్తయ్య పీట మీదనుంచి లేపింది.

అందరూ కిలకిలా నవ్వుతున్నారు. దూరంగా అతగాడు తన వంక చూపించి ఏదో చెబుతున్నాడు. వాళ్ళు ఔనా అన్నట్టుగా చూస్తున్నారు. ఏం చెప్పి ఉంటాడబ్బా! తలంతా బద్దలుకొట్టుకునేలా ఆలోచించసాగింది.

''ఊఁ... లోపలికి పదా'' అత్తయ్య ఆజ్ఞాపించినట్టుగా అంది.

''అదేంటత్తయ్యా ఇలా చేశావు. నాకిప్పుడు ఇదంతా ఇష్టం లేదు. నాకన్నా పెద్దవాళ్లు రాజీ, పద్మనీలను వదిలి నాకు ముందు'' అంది ఏడుపు గొంతతో.


''కళ్యాణీ! అంతా రెడీ అయ్యాకా పేచీ ఏంటమ్మా. పద టైమ్ అయిపోతుంది'' అని బలవంతంగా లోపలకి నెట్టింది.

''ఇంకా ఇక్కడే ఉన్నావే పేరట్లకి పదా'' అంది వెనగ్గా వచ్చి అత్తయ్య.

''అదికాదత్తయ్యా. నాకసలే చలి ఎక్కువ. ఇక చలిలో రాత్రంతా ఉంటే అమ్మో'' అంది గుండెలమీద చేతులు వేసుకుంటూ.

''అదంతా చూసుకునేవాళ్ళు చూసుకుంటారు. నువ్వు వెళ్ళు'' ఈసారి ఆజ్ఞాపించింది

అమ్మ, పిన్నిలు, పెద్దమ్మ, అత్తయ్యలు, మిగతావాళ్ళు నవ్వుతుంటే వాళ్లని కొరకొరా తినేలా చూసి వెళ్లిపోయింది.




★ ★ ★

అబ్బా ఇక్కడ చలితోపాటు దోమలు కూడా. వెధవసంత, బలవంతంగా తోలారు. వీళ్లందర్నీ ఎ.కె-47తో కాల్చి పారెయ్యాలి అనుకుని ఎంతసేపు చూడాలి. ఇంకా ముచ్చట్లు అవ్వలేదు కాబోలు. రానీ చెప్తా ఇలా జరగడానికి తనే కదా కారణం. తనేమంది అందరి కన్నా ఆఖరున జరగాలంటే ఇప్పుడు ఇలా అయ్యింది. అమ్మో చీకటిగా ఉంది. ఇంకా ఏంచేస్తున్నట్టు అనుకుంది.

అంతలో గోడ మీదనుంచి ఎవరో దూకినట్టుగా అన్పించి ''ఎవరక్కడ... ఎవరది... మాట్లాడమంటే మాట్లాడరే?'' అంది.

సమాధానం రాకపోవడంతో ''నాకుగాని కోపం వచ్చిందో'' అంటూ చేతిలో ఉన్న గ్లాసు విసరబోయింది.

''ఏయ్ ఆగాగు. ఏంటా తొందర. అనవసరంగా త్రాగాల్సిన పాలతో స్నానం చెయ్యాల్సివచ్చేది'' అన్నాడు కళ్యాణ్ ఆమె చెయ్యి పట్టి ఆపుతూ.


''ఏంటి బావా ఇది. నీకసలు మతి ఉందా? ఇలా ఆరుబైట ఇష్టంలేకే కదా నేను ఎవాయిడ్ చేసింది. ఇప్పుడు అంటే అందరికి పట్టిన గతే మనకీ పట్టింది'' అంది.

''డోన్ట్‌వర్రీ యార్. నేనుండగా నీకెందుకు కంగారు'' అన్నాడు.

''కంగారు కాక ఏంటి? ఈ చెట్టు దగ్గరే శోభనం జరగాలన్న ఆచారం ఏంటి బావా! 'ఛీ' ఇలా ఆరుబయట అందరూ చూస్తుండగా ఎవరైనా శోభనం చేసుకుంటారా? నీకు నేను చిలక్కి చెప్పినట్టు చెప్పాను. పెళ్లిళ్లు అందరికీ ఒకేసారి అయ్యాయి. సరే, కానీ అందరిలోకీ చిన్నవాళ్లం. ఆఖర్లోనే మన ఫస్ట్‌నైట్ అనుకున్నాను. కానీ ఇప్పుడిలా చేస్తావా?'' అంది కోపంగా.

''అరే ఎందుకలా ఫీలవుతావు'' అన్నాడు.

''ఫీలవ్వక ఏంటి? రాత్రి మనం అన్నయ్య, వదిన వాళ్లని చూసినట్టు మనల్ని ఎవరైనా చూస్తే? అమ్మో ఇంకేమన్నా ఉందా! పాపం



## జెంట్స్ షో!

మోడలింగ్ ఆడవారికి మాత్రమే అనుకుంటే పొరపాటే! మగాళ్లు కూడా మోడలింగ్ చెయ్యాలని తెగ ఉత్సాహపడుతున్నారని ఈ ఫొటో చూస్తేనే తెలుస్తోంది కదూ! షార్ట్స్ టైప్‌లో వున్న ప్యాంట్, పొట్టి టీ షర్ట్ ఇప్పటి లేటెస్ట్ ట్రెండట.

-విశ్రుత

అందుకే రాత్రి వాళ్ళు మూవ్ కాలేకపోయారు. అసలు నేను నిన్న గోడ ఎక్కింది ఎందుకో తెలుసా? పక్కింటి ఎలా ఉంటుందో తెలుసుకోవడానికే'' అంది.

''నేను మాత్రం ఎందుకు ఎక్కాననుకున్నావు? ఇప్పటి మన ఫస్ట్‌నైట్‌కి ఏం చెయ్యాలా అని ఆలోచించడానికే అన్నాడు.

''మరి ఆలోచించావా?'' అంది.

''చూస్తూ ఉండు. నీ మొగుడు ఏంటో నీకే తెలుస్తుంది. నేను వెళ్తున్నా పక్కింటివాడితో లేచి వెళ్లవు'' అన్నాడు ఆమె బుగ్గమీద చిటికె వేస్తూ.

''నాయనా! నీకో దండం, ముందు జరగాల్సింది చూడు'' అంది చీరతో ఒళ్లంతా కప్పుకుంటూ.

''ముందు ఆ చీర విప్పు'' అన్నాడు.

''ఏంటీ?'' అదిరిపడింది.

''విప్పమంది చీరే. అంత ఎక్స్‌ప్రెషన్ ఇవ్వక్కరలేదు'' అన్నాడు.


''నీకు మతిపోయినట్టుంది'' అంది.

''అవును. అది రెండురోజుల క్రిందటే నిన్ను పెళ్లిచేసుకున్నాకే'' అన్నాడు.

''బావా ఏడుస్తా'' అంది కళ్ళు నులుపుకుంటూ.

''నువ్వేడ్చినా మీనాన్న రావడానికి అటు దారి లేదు. ఇక వస్తే గిస్తే గోడ మీదనుంచి రావాలి. అంత పెద్ద గోడ ఎక్కే ధైర్యం మీ నాన్నకు లేదనుకో'' అన్నాడు నవ్వుతూ.

సీరియస్‌గా కళ్యాణ్ వంక చూసింది.




''సారీ డియర్... జోక్ చేసా'' అని ఆమెని పట్టుకుని చీర వంటిమీదనుంచి తొలగిస్తూ విషయం వివరించసాగాడు.

''డియర్ కళ్యాణీ. మేనరిక వివాహాలు, ఈ పారిజాత చెట్టు శోభనాలు మన ఫ్యామిలీకి పూర్వం నుంచి ఉన్నవే. ఆరుబయట శోభనం జరుపుకోవాల్సి రావడం, కనీసం దుప్పటైనా కప్పుకుందామంటే, అది కూడా ఇవ్వరు. ఉత్త మంచం మీద పడుకోమంటారు. చలైనా, గిలైనా తట్టుకుని ఇక్కడే ఉండాలిగానీ లోపలికి రాకూడదంటారు. అలా ఎవరైనా వెళితే వంశానికి దెబ్బంటారు. అందుకే రాత్రంతా ఆలోచించి ఓ ప్లాన్ వేసా'' అన్నాడు.

''ఏంటి బావా అది. చెప్పు చెప్పు'' అంది.

''ప్లీజ్ ఎగరకు, ప్లాన్ చెడిపోతుంది'' అని కళ్యాణి చీరని తీసుకుని చెట్టుకొమ్మని ఆసరాగా చేసుకుని మంచం నలువైపులా కట్టేశాడు కళ్యాణ్.

లోపల కూర్చున్న కళ్యాణిని అడిగాడు. ''ఏమన్నా కనబడుతోందా'' అని.

''నో'' అని ఆన్సర్ రావడంతో ''ఓకే. ఇప్పుడు అడుగు. నీకెన్ని డౌట్స్ ఉన్నా తీరుస్తా'' అంటూ లోపలికి దూరాడు.

★ ★ ★

''ఏయ్ లే'' కళ్యాణ్ కళ్యాణిని నిద్ర లేపుతున్నాడు.

''అబ్బా, ఏంటి బావా! అప్పుడే తెల్లవారిందా?'' అంది మత్తుగా.

''ఉహూఁ.. సాయంత్రం అయ్యింది'' అన్నాడు.

''ఆఁ...'' అంది అదాటుగా లేవబోతూ.



కవ్విస్తున్న కిమ్ శర్మ

ఎమోషనల్ సీన్
ఎవర్ గ్రీన్ క్వీన్
చూడడానికి ఆడపులిలా ఉన్నా
చూసేవారికి ఒకటే చలి
నీ కలల హీరోకి మాత్రం
నీవే చెలి! అవునా?

-గీతా శ్రీనివాస్

''ఏంటి భయమేసిందా?'' అన్నాడు.

''భయమా, నాకెందుకు? మంచి మంచి మాస్టర్ ప్లాన్స్ వేసే ఇంజనీర్ నా ప్రక్కనుండగా'' అంది.

''అవునుగాని నా పెళ్లాం ప్రక్కింటివాడితో లేచిపోతుంది అన్నావుగా'' అన్నాడు. ఆమె మెడ వంపును పెదాలతో తాకుతూ.

''నువ్వు మాత్రం తక్కువా? నాకు ఎవడు మొగుడైతే వాడి పని పినిష్ అనలేదా?'' అంది.

''అది నిజమేగా'' అన్నాడు.

''అంటే నేను గయ్యాళినా'' అంది లేవబోతూ.

''జాగ్రత్త అమ్మాయి. నీ ఒంటిమీద ఏమీ లేవు. ఆ చంద్రునికన్నా నూలుపోగు ఉంది. నీకే ఏమీలేదు'' అన్నాడు.

''ఏంటి బావా ఇది. నాకెంత సిగ్గేస్తుందో తెల్సా?'' అంది.

''అదే కదా నాకు ఆశ్చర్యంగా ఉంది'' అన్నాడు నవ్వుతూ.

''బావా...'' అంది కళ్ళు మూసుకుంటూ.

చంద్రుడు కూడా నవ్వుకుంటూ తప్పుకున్నాడు వాళ్ల ప్రణయానికి. ★